RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 03 సంచిక : 335 | శనివారం 09-03-2024 | పేజీలు :04 వెల:రూ.2.00

## కర్నూలుకు పరిశ్రమలు తెప్పిస్తా...

**నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తా: అబ్దుల్ సత్తార్.**

**చిరు వ్యాపారులకు మున్సిపల్ రుసుము రద్దు చేస్తా**

కర్నూలు మార్చి 8: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తెప్పించి , నిరుద్యోగులం దరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ,ఉద్యోగాలు ఇప్పిస్తానని అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి అబ్దుల్ సత్తార్ చెప్పారు. శుక్రవారం నగరంలో పర్యటించిన ఆయన పలువురు నిరుద్యోగులతో మాట్లాడారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు పేద ,బలహీన వర్గాల బాధలు తెలుసని చెప్పారు. చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పారిశ్రామికవేత్తలను సంప్రదించి కర్నూలుకు పరిశ్రమలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు, నిరుద్యోగులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. రోడ్డు సైడు చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవిస్తున్న ప్రజలు నిత్యం మున్సిపల్ రుసుము చెల్లించడంలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

## రాజ్యసభకు సుధామూర్తి.. 'నారీ శక్తికి నిదర్శనం': మోదీ

న్యూఢిల్లీ: మహిళా దినోత్సవం రోజున ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రచయిత, సామాజిక వేత్త, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సతీమణి సుధా మూర్తిని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రాజ్యసభకు నామినేట్ చేశారు.సుధామూర్తి ఎంపికపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఈ ప్రకటన చేయడం సంతోషంగా ఉందన్నారు. రాజ్యసభలో ఆమె ప్రాతినిధ్యం భారత 'నారీ శక్తి'కి శక్తివంతమైన నిదర్శమని మోదీ పేర్కొన్నారు.సామాజిక సేవలో సుధామూర్తి స్ఫూర్తిదాయక ముద్ర వేశారని కొనియాడారు. విద్య, దాతృత్వంతో సహా విభిన్న రంగాల్లో ఆమె చేసిన కృషి అపారమైనదని ప్రశంసించారు. మహిళల శక్తి, సామర్థ్యాలను చాటిచెప్పేలా ఆమె పార్లమెంట్ పదవీకాలం ఉన్నతంగా సాగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్విటర్‌లో పోస్టు చేశారు.కాగా సుధామూర్తి.. భారతీయులకు పరిచయం అక్కర్లేని వ్యక్తి. టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణమూర్తి సతీమణిగానే కాకుండా రచయిత్రి, విద్యావేత్త సామాజిక వేత్తగా అందరికీ సుపరిచితురాలే. తన కోసం మాత్రమే కాకుండా సమాజం కోసం ఆలోచించే వారు అతి తక్కువమంది కనిపిస్తుంటారు. అలాంటి వారిలో సుధామూర్తి ముందువరుసలో ఉంటారు. వేల కోట్లకు అధినేత అయినా.. సింప్లీ సిటీకి మారుపేరులా ఉంటారు. సుధామూర్తి సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి ఇటీవల భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషన్ అవార్డుతో సత్కరించిన విషయం తెలిసిందే.



## శివోహం... శివోహం



విజయవాడ, హైదరాబాద్, మార్చి8 తెలుగు రాష్ట్రాల్లో శివరాత్రి శోభతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే శివయ్య దర్శనానికి పోటెత్తారు. పండుగ సందర్భంగా ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, వేములవాడ, కీసర రామలింగేశ్వర ఆలయం, వేయిస్తంభాల గుడి, కోటిపల్లి, ద్రాక్షారామం, కాళేశ్వరం, చెర్వుగట్టు లింగమంతుల ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. గోదావరి నదీ తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీకాళహస్తి ఆలయంలో గురువారం అర్ధరాత్రి దాటాక భక్తులను దర్శనానికి అనుమతించారు. శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శ్రీశైలంలో నేడు పాగాలంకరణ, కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. శివనామస్మరణతో శ్రీగిరి క్షేత్రం మార్మోగుతోంది. మరోవైపు, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సైతం వైభవంగా సాగుతున్నాయి. ఈ నెల 11 వరకూ ఈ ఉత్సవాలు సాగనున్నాయి. శ్రీశైలంలో స్వామి, అమ్మవార్ల దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది. శుక్రవారం రాత్రి 12 గంటలకు స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఏపీలోని బాపట్ల జిల్లా చినగంజాం మండలం సోపిరాల, కొత్తపాలెం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి దర్శనానికి ఉదయం నుంచే పోటెత్తారు. అటు, కోనసీమ జిల్లాలోని పంచారామ క్షేత్రం ద్రాక్షారామంలో భక్తుల రద్దీ నెలకొంది. కాకినాడ జిల్లా సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ లోని వెయ్యి స్తంభాల ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి రుద్రేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేయి స్తంభాల కళ్యాణ మండపంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో కిషన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సుమారు 17 ఏళ్ల తర్వాత పునః నిర్మించిన వేయి స్తంభాల గుడి కళ్యాణ మండపాన్ని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.అటు, వేములవాడ రాజన్న సన్నిధి భక్త జన సంద్రంగా మారింది. మూడు రోజుల జాతర సందర్భంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం తితిదే స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించింది. వరంగల్ నగరంలోని సిద్ధేశ్వరాలయం, కురవి వీరభద్రేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయం, పాలకుర్తి సోమేశ్వరాలయాల్లోనూ భక్తుల రద్దీ నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరంలో ఉదయం నుంచే స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి గోదారి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్గొండ జిల్లాలోని పానగల్లు ఛాయా, పచ్చల సోమేశ్వర ఆలయాల్లోనూ భక్తులు స్వామిని దర్శించి మారేడు దళాలతో పూజించారు. సూర్యాపేట పిల్లలమర్రి, మేళ్లచెర్వు స్వయంభు శంభు లింగేశ్వర ఆలయాల్లో శివరాత్రి శోభ సంతరించుకుంది. చెర్వుగట్టు పార్వతీజడల రామలింగేశ్వర స్వామి, వాడపల్లి అగస్తేశ్వర స్వామి ఆలయాల్లోనూ ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఖమ్మం జిల్లాలోని గుంటి మల్లన్న, తీర్థాల, కూసుమంచి, పెనుబల్లి, మధిరల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు.

**తెలుగు రాష్ట్రాల్లో పోటెత్తిన భక్తులు**



## టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తులపై విజయసాయిరెడ్డి ట్వీట్



తాడేపల్లి: టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తులపై ఎంపీ విజయసాయిరెడ్డి తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. 2014-19 మధ్య కాలంలో ఏపీకి చేసిన మోసం, అబద్ధాలు, అమలు చేయని వాగ్దానాలన్నింటికీ భిన్నంగా ఈ కూటమి ఎలా ఉంటుంది?అని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. ఇది మరొక ప్యాకేజీతో ఏర్పాటైన పొత్తు. ఈ 3 కాళ్ల కూటమి కుర్చీ కూలిపోతుంది. సుస్థిర ప్రభుత్వం కోసం వైఎస్సార్‌సీపీకే ఓటు వేయండి" అంటూ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.కాగా, బీజేపీతో పొత్తు బేరసారాలకు అమిత్ షా ఇంటి చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఢిల్లీలో చంద్రబాబు పొత్తు "రాజీ"కీయం కొనసాగుతోంది. స్పెషల్ స్టేటస్‌ను గాలికొదిలేసిన బాబు.. సొంత ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలోనూ రాజీపడ్డారు. 2018లో ప్రత్యేక హోదా కోసమే ఎన్డీఏ నుంచి బయటికి వచ్చానంటూ చంద్రబాబు ప్రగల్భాలు పలికారు.కేంద్రం స్పెషల్ స్టేటస్ ఇవ్వకున్నా బాబు ఎన్డీఏలో చేరడంలో మతలబు ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇది రాష్ట్ర ప్రయోజనామా ? సొంత పార్టీ ప్రయోజనామా? మొన్నటిదాకా రాష్ట్ర భవిష్యత్తు కోసమే అంటూ ప్రగల్భాలు పలికిన బాబు.. ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేక, రాష్ట్ర ప్రయోజనాల్లో రాజీపడి పొత్తు కోసం దేహి దేహి అంటున్నారని విమర్శలు వస్తున్నాయి.

## నేడు కాంగ్రెస్ తొలి జాబితా.. మళ్లీ వయనాడ్ నుంచే రాహుల్

**40 మంది పేర్లను ఖరారు చేసిన కాంగ్రెస్**

న్యూఢిల్లీ: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈసారి కూడా కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ(సీఈసీ) ఢిల్లీలో సమావేశమైంది. 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి 60 లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై సుదీర్ఘంగా చర్చించారు. పోటీ చేసే 40 మంది అభ్యర్థుల పేర్లను సీఈసీ గురువారం రాత్రి ఖరారు చేసింది. అభ్యర్థులను నేడు ప్రకటించనుంది హస్తం పార్టీ..ఢిల్లీ, కర్ణాటక, కేరళ, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, సిక్కిం, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, మేఘాలయా, లక్షద్వీప్‌కు సంబంధించి పలు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేశారు. సీఈసీ సమావేశంలో ఖర్గే, సోనియా గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. కేరళలో తమ పార్టీ 16 స్థానాల్లో పోటీ చేయబోతోందని కాంగ్రెస్ నేత వి.డి.సతీశన్ చెప్పారు. తమ మిత్రపక్షాలకు 4 స్థానాలు కేటాయించామన్నారు.ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భుపేష్ బఘేల్ రాజ్‌నంద్‌గావ్ నుంచి, మాజీ మంత్రి తామ్రధ్వజ్ సాహూ మహసముంద్ నుంచి పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అభ్యరి?త్వం సైతం ఖరారైంది. రాహుల్ గాంధీ వయనాడ్‌తోపాటు ఉత్తరప్రదేశ్‌లోని ఆమేథీ నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాయ్‌బరేలీ నుంచి ఈసారి ప్రియాంకాగాంధీ పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. 2019 నాటి ఎన్నికల్లో ఆమేథీ నుంచి ఓడిపోయిన రాహుల్ గాంధీ వయనాడ్‌లో గెలిచిన సంగతి తెలిసిందే. తొలి జాబితాను త్వరలో అధికారికంగా విడుదల చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది.



## ఎన్నికల బరిలోకి సునీత రెడ్డి..

**ఆత్మీయ సమావేశం అందుకేనా..**

కడపలో రాజకీయాలు రోజురోజుకీ వేడెక్కుతున్నాయి. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తమ్ముడు వైఎస్ వివేకానంద రెడ్డి కూతురు సునీత ఈసారి ఎన్నికల బరిలో నిలవనున్నారు.వైయస్ వివేకానంద రెడ్డి హత్య తరువాత రోజురోజుకి మారుతున్న పరిణామాల నేపథ్యంలో వైఎస్ వివేకానంద రెడ్డి ఐదో వర్ధంతి రోజు అంటే ఈ నెల 15వ తేదీన తన రాజకీయ భవిష్యత్తుపై ప్రకటన చేయనున్నారు. వచ్చే ఎన్నికల బరిలో ఉంటానని ఇప్పటికే చెప్పకనే చెప్పిన సునీత.. మార్చి 15న జరిగే ఆత్మీయ సమావేశంలో రాజకీయ ప్రకటన చేయబోతున్నారు. వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి వచ్చే ఎన్నికలలో పోటీ చేయడానికి అన్ని సన్నాహాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలిగా ఎన్నికైన తన అక్క వైఎస్ షర్మిలతో భేటీ అయి చర్చలు జరిపారు. అంతేకాకుండా టీడీపీతో కూడా సత్సంబంధాలను సునీత రెడ్డి కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏదో ఒక పార్టీ నుంచి కాకుండా ఇండిపెండెంట్గా బరిలో నిలవాలనే ఆలోచనతో సునీత రెడ్డి ఉన్నట్లు తెలుస్తుంది.ఎందుకంటే కాంగ్రెస్?కు బిజెపికి సరిపోదు కాబట్టి.. టిడిపి ? బిజెపితో పొత్తు పెట్టుకుటుందన్న నేపథ్యంలో ఏదో ఒక పార్టీ నుంచి పోటీ చేస్తే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిస్తే.. ఇటు కాంగ్రెస్ వైపు నుంచి అటు టిడిపి ? జనసేన ? బిజెపిల నుంచి తనకు పూర్తి మద్దతు లభించే అవకాశం ఉందని భావిస్తున్నారు. అందుకే ఇండిపెండెంట్?గానే బరిలో నిలవాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే తన తల్లి సౌభాగ్యమ్మను బరిలో నిలుపుతారా లేదా సునీతనే ఎన్నికల బరిలో ఉంటారా అనేది మాత్రం 15న జరిగే ఆత్మీయ సమావేశంలో స్పష్టత రానుంది. వైఎస్ వివేకానంద రెడ్డి చనిపోయి ఐదేళ్లు గడుస్తున్న నేపథ్యంలో వివేకానంద రెడ్డి ఆత్మీయులు సన్నిహితులతో సునీత రెడ్డి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే సన్నిహిత వర్గాలందరికీ ఫోన్లు చేసి మాట్లాడినట్లు సమాచారం. కడపలోని వివేకానంద రెడ్డి కుటుంబానికి చెందిన ఫంక్షన్ హాల్ జయరాం గార్డెన్స్?లో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.



## రాయలసీమకు పవన్...

తిరుపతి, మార్చి8 (న్యూస్ పల్స్)పవన్ పోటీ చేయబోయే నియోజకవర్గాలపై రకరకాల ప్రచారం నడుస్తోంది. ఇప్పటివరకు పవన్ పిఠాపురం నియోజకవర్గం నుంచి బరిలో దిగుతారని ప్రచారం జరిగింది. జనసేన వర్గాలు సైతం ఈ ప్రచారాన్ని నమ్మాయి. అటు పవన్ చర్యలు సైతం పిఠాపురం వైపే మొగ్గు చూపాయి. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పవన్ మనసు మార్చుకున్నట్లు టాక్ నడుస్తోంది. ఈసారి ఆయన రాయలసీమకు షిఫ్ట్ అవుతారని తెలుస్తోంది. బలిజలు అధికంగా ఉండే తిరుపతి అసెంబ్లీ స్థానం నుంచి పవన్ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు అక్కడ ఉన్న పరిస్థితులనుపవన్ తెలుసుకుంటున్నట్లు తెలుస్తోంది. పూర్వాశ్రమంలో ప్రజారాజ్యంలో పనిచేసిన వారికి ఫోన్లు వెళుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.గత ఎన్నికల్లో పవన్ రెండు చోట్ల పోటీ చేశారు. గాజువాక తో పాటు భీమవరంలో పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి పవన్ పోటీ చేయబోయే నియోజకవర్గాలు అంటూ

గత నాలుగున్నర సంవత్సరాలుగా చాలా స్థానాలు బయటికి వచ్చాయి. ముఖ్యంగా సొంత నియోజకవర్గ భీమవరం నుంచి పవన్ బరిలో దిగుతారని తొలుతా ప్రచారం జరిగింది. అయితే దాదాపు 90 వేలకు పైగా కాపు ఓట్లు ఉన్న పిఠాపురం నియోజకవర్గంలో అయితే పవన్ గెలుపు సునాయాసమని సర్వేలు తేల్చాయి. అప్పటినుంచి పిఠాపురం నియోజకవర్గమే పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు పవన్ తిరుపతి పై దృష్టి పెట్టినట్లు మరో టాక్ నడుస్తోంది.2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరఫున తిరుపతి అసెంబ్లీ స్థానానికి చిరంజీవి పోటీ చేశారు. నాడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి పై చిరంజీవి విజయం సాధించారు. అదే ఎన్నికల్లో సొంత నియోజకవర్గమైన భీమవరం నుంచి పోటీ చేసిన చిరంజీవి ఓడిపోయారు. అయితే తిరుపతిలో చిరంజీవి గెలవడానికి ప్రధాన కారణం బలిజలు. ఆ నియోజకవర్గంలో ఈ సామాజిక వర్గం అధికం. అందుకే పవన్ సైతం రాయలసీమ నుంచి పోటీ చేస్తే మంచిదన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తిరుపతి అయితే సేఫ్ నియోజకవర్గంగాఉంటుందని భావిస్తున్నట్లు సమాచారం.అప్పట్లో ప్రజారాజ్యం పార్టీలో చాలామంది నాయకులు పని చేశారు. తిరుపతి అసెంబ్లీ స్థానం పరిధిలోని పిఆర్పి లో పనిచేసిన నాయకులకు పవన్ టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం. అక్కడ నుంచి పోటీ చేస్తే ఎలా ఉంటుంది? ఫలితం సానుకూలంగా వచ్చే అవకాశం ఉందా? కుల ప్రభావం ఎంత? అన్న అంశాలపై పవన్ ఆరా తీసినట్లు సమాచారం. పైగా పొత్తులో భాగంగా తిరుపతి నుంచి పవన్ పోటీ చేస్తే.. పార్లమెంట్ స్థానాన్ని సైతం సునాయాసంగా కైవసం చేసుకోవచ్చని భావిస్తున్నారు. అందుకే తిరుపతి వైపు మొగ్గు చూస్తున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే పవన్ కళ్యాణ్ కోస్తాంధ్రకు బై బై చెప్పినట్టే.దీనిపై ఒకటి రెండు రోజుల్లో క్లారిటీ రానుంది.

# సంపాదకీయం

శనివారం 09-03-2024

## డీఎంకే తీరు మారదా...

సనాతన ధర్మాన్ని డెంగ్యూ, చికెన్ గున్యా గా అభివర్ణించి.. ఏగంగా సుప్రీంకోర్టుతో చివాట్లు తిన్నాడు తమిళనాడు డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్. చివరికి తన వ్యాఖ్యల పట్ల విచారం వ్యక్తం చేశాడు. దీనిపై బిజెపి గాయి గాయి చేసింది. డీఎంకే తీరును తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తూర్పార పట్టారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యల రగడ సద్దుమణగక ముందే ఆ పార్టీ సీనియర్ నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది.. సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై సుప్రీమ్ కోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో సనాతన ధర్మం చికెన్ గున్యా, డెంగ్యూ లాంటిదని దానిని నిర్ములించాలని స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై నమోదైన పిటీషన్ మీద విచారణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. స్టాలిన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఎఫైఆర్ ల నుండు రక్షణ కోరుతూ అతను దాఖలు చేసిన పిటిషన్ మీద ధర్మాసనం విన్న వాదనల నేపథ్యంలో సుప్రీమ్ కోర్ట్ వ్యాఖ్యలు చేసింది.ఒక రాష్ట్రానికి మంత్రి అయ్యుండి ఇవేం వ్యాఖ్యలని స్టాలిన్ పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. అతను బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాడని, అతను చేసే వ్యాఖ్యలు ఏ మేరకు ప్రభావం చూపుతాయన్నది తెలీదా అంటూ ప్రశ్నించింది. భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం, మత స్వేచ్ఛ కింద ఉన్న హక్కులను ఉదయనిధి దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది సుప్రీమ్ కోర్ట్." జైశ్రీరామ్, భారతమాత అనే బిజెపి సిద్ధాంతాలను తమిళనాడు ఎన్నటికీ అంగీకరించబోదు. భారత్ ఎన్నడూ ఒక దేశంగా లేదు. వివిధ ఆచారాలు, సంస్కృతులతో కూడిన ఒక ఉపఖండం. ఒక దేశమంటే ఒక భాష, ఒక సంప్రదాయం, ఒక సంస్కృతి ఉంటుంది. అలాంటి లక్షణాలు ఉంటేనే ఏదైనా ఒక దేశం అవుతుంది.. భారత్ ఒక్క ఉపఖండం. తమిళం అనేది ఒక జాతి, ఒక దేశం కూడా. అదేవిధంగా మలయాళం అనేది ఒక భాష, ఒక జాతి, ఒక దేశం. ఇలాంటి అన్ని జాతుల సమూహంతో భారత్ ఏర్పాటయింది. కాబట్టి భారత్ అనేది ఒక దేశం కాదు.. తమిళనాడు, కేరళ, ఢిల్లీ, ఒడిశా వంటి రాష్ట్రాలు స్థానిక సంస్కృతిలను కలిగి ఉంటాయి. మణిపూర్ లో కుక్క మాంసం తినడం ఒక స్థానిక సంస్కృతి. కాశ్మీర్లో కూడా ఒక రకమైన విధానం ఉంటుంది. అలాంటప్పుడు ప్రతి ఒక్క సాంస్కృతి గుర్తించాలి. ఒక సామాజిక వర్గం ఒక జంతువు మాంసాన్ని తింటే.. దాన్ని కూడా గుర్తించాలి. అందులో మీకు వస్తున్న సమస్య ఏమిటి? మిమ్మల్ని తినమని చెప్పలేదు కదా? భిన్నత్వాలను గుర్తించలేని వారు ఒక దేశంగా ఎలా పేర్కొంటారని" రాజా పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల తమిళనాడు రాష్ట్రంలో డీఎంకే ఉండదని ప్రధానమంత్రి వ్యాఖ్యలు చేశారు. దానికి ప్రతిగా రాజా కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. "తమిళనాడులో డీఎంకే ఉండదని మోడీ చెప్పారు. అలాంటప్పుడు భారతదేశం కూడా ఉండదు. బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. మళ్లీ వారు అధికారంలోకి వస్తే రాజ్యాంగం ఉండదు. రాజ్యాంగం లేకుంటే భారతదేశం కూడా ఉండదు. భారతదేశం లేకుంటే తమిళనాడు రాష్ట్రం తమిళనాడు గా ఉండదు. మేము బయటికి వెళ్లిపోతాం. మోడీ ఇదే కోరుకుంటున్నారా? భారతదేశానికి ఇదే ముఖ్యమా? రాముడికి శత్రువు ఎవరు? సీతతో కలిసి రాముడు అడవులకు వెళ్లాడని మా తమిళ్ టీచర్ చెప్పారు. అతను వేటగాడని అంగీకరించాడు. సుగ్రీవుడు, విభీషణుడిని సోదరులుగా ఒప్పుకున్నాడు. నాకు రామాయణం తెలియదు. రాముడు అంతకన్నా తెలియదు. నేను దానిని నమ్మను" అని రాజా సంచలన వ్యాఖ్యలు చేశారు.రాజా వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బిజెపి నాయకులు స్పందిస్తున్నారు. "డీఎంకే ఎంపీ రాజా మాట్లాడిన మాటలు మావోయిస్టు సిద్ధాంతాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యలను సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే సమర్ధిస్తారా? సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని గతంలో ఉదయనిది స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు రాజా కూడా అలానే మాట్లాడుతున్నారు. వీరి మాటలు ద్వారా దేశ విభజనకు పిలుపునిస్తున్నారా" అని బిజెపి నాయకులు రవిశంకర్, అమిత్ మాలవ్య మండిపడ్డారు. రాజా చేసిన వ్యాఖ్యల పట్ల ఇండియా కూటమిలోని నాయకులు మౌనం పాటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. మరోవైపు రాజా చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియ శ్రీనేత్ స్పందించారు. ఆయన వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. రాముడు అందరివాడన్నారు. కులమతాలు, ప్రాంతాలకు ఆయన అతీతుడని ఆమె పేర్కొన్నారు. ఉదయనిధి చేసిన వ్యాఖ్యల పట్ల బీజేపీ మాత్రమే కాకుండా మిత్ర పక్షం కాంగ్రెస్ కూడా అభ్యంతరం వ్యక్తం చేసింది. . ఆ వ్యాఖ్యలు అతని వ్యక్తిగతం అని, వాటితో కూటమికి ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఇంత జరుగుతున్నప్పటికీ స్టాలిన్ మాత్రం తన స్టాండ్ మీదనే ఉన్నాడు. పార్లమెంట్ ప్రారంభోత్సవానికి ద్రౌపది ముర్మును ఎందుకు ఆహ్వానించలేదని, ఆమె గిరిజన మహిళా, వితంతు మహిళా కావడం వల్లే మోడీ ఆమెను ఆహ్వానించలేదని అన్నారు, ఇలాంటి వివక్షను ప్రోత్సహించే సనాతన ధర్మాన్ని ఎందుకు గౌరవించాలని ప్రశ్నించాడు.

# ఎన్నిక హడావిడి ప్రారంభమైనట్టే...

విజయవాడ, మార్చి 8, పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నాలుగైదు రోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్టీలన్నీ రాజకీయాలను షురూ చేశాయి. బహిరంగ సభల ద్వారా ప్రజల్లోకి వెళుతున్నాయి. సభల్లో అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ నేతల ప్రసంగాలు, విమర్శలతో షెడ్యూల్ రాకముందే ఏపీలో ఎన్నికల హీట్ తారాస్థాయికి చేరుకుంది. ప్రజలను ఆకట్టుకునేందకు పార్టీలు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇటీవల మంగళగిరిలో జరిగిన జయహో బీసీ సభలో బీసీ డిక్లరేషన్‌ను టీడీపీ, జనసేన ప్రకటించాయి. ఇక వైసీపీ కూడా సిద్దం సభలతో ప్రజల్లోకి వెళుతుంంది.ఇక ఎన్నికలకు ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో ఈసీ సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది. అలాగే పార్టీలతో కూడా భేటీ అవుతుంది. అందులో భాగంగావిజయవాడలో రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో ఏపీ ఎన్నికల కమిషనర్ ముకేష్ కుమార్ మీనా సమావేశమయ్యారు. వైసీపీ, టీడీపీ, జనసేన, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, బీజేపీతో పాటు ఇతర పార్టీల నేతలు ఈ మీటింగ్‌లో పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల మార్గదర్శాలను పార్టీకి సీఈవో వివరించారు. ఎన్నికల నిబంధనలను పార్టీలకు వివరించారు. నిబంధనలు పాటించకుండా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పార్టీలన్నీ సహకరించాలని మీనా కోరారు. ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో అన్ని పార్టీల నేతలతో విడివిడిగా సమావేశమై అభిప్రాయాలు సేకరించారు. వైసీపీ నుంచి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ఈసీ సభ్యులను కలిశారు. ఇక టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా ఈసీ ప్రతినిధులను కలిసి ఏపీలోని దొంగ ఓట్లపై ఫిర్యాదు చేశారు. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవడంపై కంప్లైంట్ ఇచ్చారు. అలాగే సచివాలయ సిబ్బందిని కూడా ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని, ఇతర ప్రాంతాల్లో నివసించే వారి ఓట్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీఈసీని కోరారు. అప్పట్లో దాదాపు అరగంట పాటు సీఈసీ బృందంతో చంద్రబాబు, పవన్ భేటీ అయ్యారు. ఏపీలోని పరిస్థితులు, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు, నేతలపై కేసులు పెట్టడంపై కూడా ఫిర్యాదు చేశారు. పార్టీల ఫిర్యాదులను స్వీకరించిన సీఈసీ సభ్యులు.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఎన్నికల వేళ మరోసారి అన్ని పార్టీల ప్రతినిధులతో ఈసీ సమావేశం నిర్వహించింది.ఈ నెల 13న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేందుకు ఈసీ రెడీ అవుతున్నట్లు వార్తలొస్తున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలకు మార్చి 19న షెడ్యూల్ రిలీజ్ చేయగా.. ఏప్రిల్ 11 నుంచి 19వ తేదీ వరకు 7 విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. అనంతరం మే 23న ఫలితాలు రిలీజ్ చేశారు. ఈ సారి కూడా అటుఇటుగా షెడ్యూల్ ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి.

# అఖిలకు అంత ఈజీకాదా



కర్నూలు, మార్చి 8, ఒకప్పుడు ఆ జిల్లాలో నియోజకవర్గంలో ఆ కుటుంబానిదే హవా.. వారికి ఎదురే లేదు. వారి మీద పోటీ చేయాలన్న ఆలోచన కూడా చేయలేని పరిస్థితి. అదంతా గతం... ప్రస్తుతం వారు ఎన్నికల్లో గెలవాలంటే సర్వశక్తులు ఒడ్డాల్సిన వస్తుంది. కర్నూలు జిల్లాలోకి అడుగుపెట్టగానే ఎదురుగా కొండారెడ్డి బురుజు కనిపిస్తుంది. రాజసానికి రాయలసీమ పౌరుషానికి ప్రత్యేకగా ఆ జిల్లా ముఖద్వారం ఉంటుంది. ఆ పౌరుషానికి తగ్గట్టుగానే ఆ జిల్లా నేతలు కూడా అలాగే ఉంటారు. అటువంటి జిల్లాలో ఉన్నటువంటి భూమా నాగిరెడ్డి కుటుంబం రాజకీయంగా దశాబ్దాల కాలం కర్నూలు జిల్లా రాజకీయాలను శాసించారు. వారి మరణం అనంతరం జిల్లాలో రాజకీయం పూర్తిగా మారిపోయింది. ఆ కుటుంబం ప్రాతనిధ్యం వహిస్తున్న ఆళ్లగడ్డ ఒకప్పుడు ఫ్యాక్షన్‌కు ఖిల్లాగా ఉండేది. ప్రస్తుతం ఆ కుటుంబం నుంచి రాజకీయ వారసురాలిగా భూమా నాగిరెడ్డి కూతురు భూమా అఖిలప్రియ తెలుగుదేశం పార్టీ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈసారి కచ్చితంగా విజయం సాధిస్తామన్న ధీమాతో దూసుకెళ్తున్న భూమా కుటుంబానికి గట్టి ఎదురుదెబ్బే తగిలింది అని చెప్పవచ్చు. భూమా నాగిరెడ్డి అన్న కొడుకు అయిన కిషోర్ రెడ్డి వైసీపీలో చేరారు. దీని వల్ల భూమా క్యాడర్ రెండు వర్గాలుగా చీలిపోనుందని టాక్. దీని ప్రభావం భూమా అఖిలప్రియ విజయ అవకాశాలపై పడుతోందని అంటున్నారు. భూమా కుటుంబంలో చాలామంది అఖిల ప్రియకు పూర్తిగా వ్యతిరేకమయ్యారు. ఫ్యామిలీలో ఉన్న వారిలో చాలామంది ఈ మధ్యే మీటింగ్ పెట్టుకుని అఖిలప్రియకు ఎట్టిపరిస్థితుల్లో టికెట్ ఇవ్వద్దని ఒక లేఖ రాశారు. ఒక వేళ అఖిలకు టికెట్ ఇస్తే కచ్చితంగా ఓడిపోతుందని కూడా జోస్యం చెప్పారు. పార్టీ నేతల నుంచి వ్యతిరేకత వచ్చినా, భూమా కుటుంబం ముందుగానే హెచ్చరించినా సరే చంద్రబాబు మాత్రం అఖిలప్రియకు మొదటి జాబితాలోనే టికెట్ ప్రకటించేశారు. భూమా నాగిరెడ్డి అన్న కొడుకు భూమా కిషోర్ రెడ్డి ఇటీవలే వైసీపీలో చేరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేయాలని అనుకున్నారు కిషోర్ రెడ్డి. అనుకోని పరిస్థితుల్లో ఆయన వైసిపి కండువా కప్పుకున్నారు. భూమా కిషోర్ వల్ల అఖిల ప్రియ గెలుపు కష్టమని నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. కిషోర్ రెడ్డి వైసిపిలోకి వెళ్లటంతో వారి బలం ఒక్కసారిగా అమాంతం పెరిగిందని టాక్ నడుస్తోంది. భూమా నాగిరెడ్డి సహచరుడు ఏవి సుబ్బారెడ్డితో కూడా అఖిలప్రియకు విభేదాలు ఉన్నాయి ఈ ఎన్నికల్లో అఖిలప్రియకి ఏవి సుబ్బారెడ్డి సహకరించే పరిస్థితి కనిపించడం లేదు. ఇది ప్రత్యర్థులకు బలంగా మారుతుందన్న విశ్లేషణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఎవరు ఏ పార్టీలోకి వెళ్లినా ఎంతమంది పార్టీలు మారినా రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తామని అఖిలప్రియ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# వాలంటీర్లు కొనసాగిస్తారా.. పంపేస్తారా...

విజయవాడ, మార్చి 8, ఆంధ్రప్రదేశ్ లో వాలంటీర్ వ్యవస్థ తీవ్ర వివాదాస్పదమవుతోంది. ఆ వ్యవస్థను పెట్టి ఓటర్లను ప్రజలను బెదిరిస్తున్నారని.. ప్రజాధనంతో పార్టీ పనులు చేయించుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే విపక్షాలన్నీ వాలంటీర్ల వ్యవస్థపై ఆరోపణలు చేస్తున్నారు. దీన్ని ఆసరగా చేసుకుని వైసీపీ నేతలు.. టీడీపీ వస్తే వాలంటీర్ వ్యవస్థను తీసేస్తారని ప్రచారం చేస్తున్నారు. దీనికి కౌంటర్ గా టీడీపీ అధినేత.. తాము వాలంటీర్ వ్యవస్థను తీసేయబోమని ప్రకటించారు. ఇంకా వారికి మెరుగైన అవకాశాలు కలిపిస్తామని.. కానీ వైసీపీకి మాత్రం ఊడిగం చేయవద్దని అంటున్నారు. 2019లో ఇచ్చిన హామీ మేరకు వైసీపీ ప్రభుత్వం ఏర్పాటవుతూనే సీఎం జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ వాలంటీర్ల వ్యవస్థను తెచ్చారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్లేందుకు ప్రతి 50 ఇళ్లకు ఒకరి చొప్పున గ్రామ, వార్డు వాలంటీర్లను నియమించారు. ఈ వ్యవస్థ ద్వారా సుమారు రెండు లక్షల మందికి పైగా వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమపథకాలను అందిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శతో మొదలైన ఆరోపణలు ఇటీవలి కాలంలో ఎక్కువైయ్యాయి. తీవ్ర వివాదాల్లో చిక్కుకుంది. వాలంటీర్లు అందరూ అధికార పార్టీకి ఓ ప్రైవేటు సైన్యంలా పనిచేస్తున్నారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆంధ్రాలోని మహిళలు కనిపించకుండా పోవడంలో వాలంటీర్ల హస్తం ఉందన్న జనసేనాని పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఈ ఆరోపణల్లో భాగమే. ఆయన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఇప్పటికి కూడా ఆ వివాదం చల్లారలేదు. మరోసారి రాష్ట్రంలో ఎన్నికల హడావిడి జోరందుకుంది. దీంతో ఈ సారి ప్రభుత్వం మారితే తమ పరిస్థితి ఏమవుతుందో అని వాలంటీర్లలో సైతం భయాందోళనలు నెలకొన్నాయి. వాలంటీర్లను తమ వైపు తిప్పుకోవడానికి చంద్రబాబు నాయుడు ఓ కీలక ప్రకటన చేశారు. అయితే ఇది ఎన్నికల ఎత్తుగడలో భాగమేనని తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ ప్రచారాలను ఉరకలెత్తిస్తున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటూ దూకుడు చూపిస్తున్నాయి. ఇందులో భాగంగానే పెనుకొండలో జరిగిన టీడీపీ-జనసేన పార్టీ సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ వాలంటీర్లకు అభయం ఇచ్చారు. ఇన్నాళ్లూ వాలంటీర్లు ప్రవేటు స్పైలుగా పనిచేస్తూ ప్రజల డేటాను ప్రభుత్వానికి చేరవేస్తున్నారంటూ విరుచుకుపడ్డ చంద్రబాబు ఎన్నికలు దగ్గరపడటంతో వాలంటీర్ల విషయంలో తమకు సానుభూతి ఉందంటున్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే తొలగిస్తామన్న భయం వాలంటీర్లకు అక్కర్లేదని భరోసా కల్పించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న వాలంటీర్ వ్యవస్థను తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని, వాలంటీర్లకు ఎటువంటి ఇబ్బంది రాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. "ఒక్క వాలంటీర్‌ను కూడా ఉద్యోగం నుంచి తొలగించం. ప్రజలకు ఇన్నాళ్లూ సేవ చేసిన వాలంటీర్లకు న్యాయం చేస్తాం. ఎవరు భయపడాల్సిన అవసరం లేదు. ఆ భయంతో వైసీపీ ప్రభుత్వానికి కొమ్ము కాస్తూ ఉండాల్సిన అవసరం అంతకన్నా లేదు" అని హామీ ఇచ్చారు.ఇన్నాళ్లూ వాలంటీర్ వ్యవస్థను చంద్రబాబు, టీడీపీ విమర్శఇంచాయి. వాలంటీర్ వ్యవస్థను తమవైపు తిప్పుకోవడానికే చంద్రబాబు ఈ హామీలు ఇస్తున్నారనడంలో సందేహం లేదు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తే తమకు ఎక్కడ అన్యాయం జరుగుతుందోనని వాలంటీర్లు వైసీపీకే ఓటు వేయకుండా.. వైసీపీకి పని చేయకుండా..చేయడానికే చంద్రబాబు ఇలాంటి ప్రకటన చేశారని ఎక్కువ మది భావిస్తున్నారు. మంత్రులు, మాజీ మంత్రుల వ్యాఖల దుమారం మధ్యనే చంద్రబాబు మాత్రం తన మాట నమ్మండి, కచ్చితంగా వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తానని పునరుద్ఘాటిస్తున్నారు. వాలంటీర్లలోనూ ఏకపక్షంగా ప్రభుత్వానికి అనుకూలత లేదన్న వాదన ఉంది. ఐదేళ్లుగా ఐదు వేల రూపాయలకే పని చేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఇతరత్రా.. తాయిలాలు ఇస్తున్నారు కానీ.. ఎలాంటి ఉద్యోగభద్రత లేదు. ఎలాంటి అవకాశాలు వస్తాయన్న ఆశలు కల్పించడం లేదు. కనీసం ఉద్యోగప్రకటనల్లో రిజర్వేషన్లు అయినా కల్పిస్తారంటే అలాంటి పరిస్థితి కూడా లేదు. భవిష్యత్ లో జీతం పెంచుతారని కూడా లేదు. అందుకే వాలంటీర్లకు తమ భవిష్యత్ బై బెంగ ఉందన్న అభిప్రాయం ఉంది.వాలంటీర్లు ఫలితాలను మార్చలేరని.. వారు బెదిరింపులకు పాల్పడితే.. అది ప్రభుత్వానికే ఎక్కువ నష్టం జరుగుతుందని విపక్షాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ప్రతి కుటుంబం వివరాలను వాలంటీర్లు సేకరించారన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే వాలంటర్లను వ్యతిరేకం చేసుకోవడం ఎందుకన్న భావనతోనే.. తాము వచ్చినా ఉద్యోగాలుంటాయన్న భరోసా ఇస్తున్నారని అంటున్నారు.

## భూమాన అభినయ్ పై అనర్హత కత్తి

తిరుపతి, మార్చి 8, కుమారుడికి మంచి పొలిటికల్ లైఫ్ ఇవ్వాలని భూమన కరుణాకర్ రెడ్డి భావించారు. తాను టీటీడీ అధ్యక్ష పదవి దక్కించుకొని.. కుమారుడు అభినయ్ రెడ్డికి షాడో ఎమ్మెల్యేగా తీర్చిదిద్దారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయించి తిరుపతి ఎమ్మెల్యేగా చూడాలని భావించారు. ప్రజల్లో తిరుగులేని నాయకుడు అనిపించుకోవడానికి టిటిడి సొమ్మును సైతం తిరుపతి కోసం వాడేసుకున్నారు. అయితే సహజంగా దోపిడీని ఇష్టపడని తిరుమల శ్రీవారు భూమన కరుణాకర్ రెడ్డికి గట్టి షాక్ ఇచ్చినట్టు ఉన్నారు. పొలిటికల్ లైఫ్ దేవుడెరుగు.. ఆయన కుమారుడిపై అనర్హత వేటుపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయకుండా ఈసీ నిషేధించే పరిస్థితి ఉంది.తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున నకిలీ ఓట్లు నమోదైన సంగతి తెలిసిందే. ఈ మధ్యనే విచారణ చేపట్టిన ఎలక్షన్ కమిషన్ గట్టి చర్యలతో ముందుకు సాగుతోంది. ఓ ఐపీఎస్ తో సహా పలువురు అధికారులను సస్పెండ్ చేసింది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు చురుగ్గా సాగుతోంది. పాత్రధారులతో పాటు సూత్రధారులను తేల్చేయడానికి అధికారులు గట్టి విచారణ చేపడుతున్నారు.

# ఉమ్మడి మేనిఫెస్టో కు అంతా సిద్ధం

గుంటూరు, మార్చి 8,ఎన్నికల పొత్తులు, సీట్ల సర్దుబాటు కొలిక్కి రానుండటంతో ఉమ్మడి ఎన్నికల ప్రచారానికి టీడీపీ-జనసేనలు సిద్ధం అవుతున్నాయి. మార్చి 17వ తేదీన చిలకలూరిపేటలో ఉమ్మడి బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. 10లక్షల మంది సమక్షంలో భారీ సభ నిర్వహిస్తున్నట్టు ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చన్నాయుడు, జనసేన పిఏసి ఛైర్మన్ నాదెండ్ల ప్రకటించారు.ఉమ్మడి మేనిఫెస్టో తో పాటు, ఇరుపార్టీల భవిష్యత్ కార్యాచరణను అధినేతలు ప్రకటించనున్నారు. మరోవైపు బీజేపీ కూడా టీడీపీతో జట్టు ఖరారైతే చిలకలూరిపేట సమావేశంలో ఆ పార్టీ కూడా పాల్గొనే అవకాశం ఉంది.చిలకలూరి పేట సభకు టీడీపీ శ్రేణులు, జనసైనికులు,వీరమహిళలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఇరుపార్టీల నేతలు పిలుపునిచ్చారు. జనసేన, టీడీపీ పార్టీల సోషల్ మీడియా కార్యకర్తలకు ఫోన్లు చేసి కేసుల పేరుతో వేధిస్తున్న పోలీస్ యంత్రాంగానికి సమాధానం చెప్పడానికి న్యాయనిపుణులతో 73062 99999 నంబర్ తో టీడీపీ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.రాజకీయపార్టీలు సాధారణంగా అధికారం కోసమే పొత్తులు పెట్టుకొని కలిసి పనిచేస్తాయని, కానీ ఆంధ్రప్రదేశ్ లో అందుకు భిన్నంగా తెలుగుదేశం-జనసేన పార్టీలు మొదటిసారి ఒక దుర్మార్గుడి పాలనకు వ్యతిరేకంగా, ప్రజలకోసం.. రాష్ట్రం కోసం ఒక్కటయ్యాయని, వైసీపీ బారినించి రాష్ట్రాన్ని కాపాడి, ప్రజలకు అండగా నిలిచి, వారికి మంచి భవిష్యత్ అందించాలనే సదుద్దేశంతోనే రెండుపార్టీలు పొత్తుపెట్టుకోవడం జరిగిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయు డు తెలిపారు" టీడీపీ-జనసేన పొత్తు పెట్టుకున్న తర్వాత ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని ఇప్పటికే రెండు పార్టీలు 99 స్థానాలకు తమతమ పార్టీల అభ్య ర్థుల్ని ప్రకటించాయని చెప్పారు.ఆశీర్వాదంతో, వారిబలంతో ముందుకెళ్తున్న టీడీపీ-జనసేనను విడదీయడం వైసీపీ తరం కాదన్నారు. రెండు పార్టీలు తాడేపల్లి గూడెంలో భారీ బహిరంగసభ నిర్వహించాయని, మంగళవారం నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా నిర్వహించిన జయహో బీసీ డిక్లరేషన్ సభకు ఇరుపార్టీల అధినేతలు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ లు హాజరయ్యారని చెప్పారు.టీడీపీ-జనసేన పార్టీల ఆధ్వర్యంలో కనీవినీ ఎరుగని రీతిలో 17వ తేదీన చిలకలూరిపేటలో భారీ బహిరంగసభ ఇరుపార్టీల భవిష్యత్ కార్యాచరణను, ఉమ్మడి మేనిఫెస్టోను సభలోనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటిస్తారని వివరించారు.చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ లు సమావేశమైన సందర్భంగా ఇరుపార్టీలు కలిసి భారీ బహిరంగ సభ నిర్వహించాల నే నిర్ణయానికి వచ్చారని తెలిపారు. ఆ బహిరంగ సభ ఈ నెల 17న చిలకలూరిపేటలో నిర్వహించబోతున్నట్టు చెప్పారు. చిలకలూరిపేట సభ మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కానుందని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. సభలో ఇరుపార్టీ ల భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడంతో పాటు, సూపర్ సిక్స్ పథకాలకు సంబం ధించి కీలక ప్రకటన చేయబోతున్నామన్నారు.టీడీపీ-జనసేన ఉమ్మడి మేనిఫె స్టో కూడా ఆ సభలో ప్రకటించబోతున్నట్టు చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు మేనిఫెస్టోను ప్రకటిస్తారు. సభకు తెలుగుదేశం-జనసేన నుంచి సుమారు 10 లక్షలమంది కార్యకర్తలు, అభిమానులు హాజరవుతారు. సభకు తరలివచ్చే జనప్రభంజనంతో నభూతో అన్నరీతిలో రెండుపార్టీల బహిరంగ సభ విజయవం తం అవుతుంది. ప్రజలంతా స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని, రెండుపార్టీల మధ్య చోటుచేసుకొనే చారిత్రక ఘట్టాల్లో భాగస్వాములు కావాలని కోరుతున్నాం. టీడీపీ ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను జనాల్లోకి తీసుకెళ్లడానికి జనసేన కూడా పనిచేస్తోందన్నారు.చిలకలూరిపేట సభకు బస్సులు కేటాయించాలని ఆర్టీసీ ఎండీని కోరతామని, ఇరుపార్టీల సభకు ఎన్నిబస్సులు కావాలో తెలియచేస్తామని, తాము కోరిన విధంగా గతంలో మాదిరి బస్సులు కేటాయించకపోతే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.జగన్ ప్రభుత్వంలో తప్పులు చేస్తున్న అధికారుల మాదిరే ఆర్టీసీఎండీగా ఉన్న అధికారి కూడా తగినమూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. రాజకీయపార్టీలు సభలు పెట్టుకోవడం.. నిబంధనలప్రకారం డబ్బులు చెల్లిస్తే బస్సులు ఇవ్వడం అనేది ఎప్పటినుంచో వస్తున్న ఆనవాయితీనే అని కానీ జగన్ సర్కార్ ఏర్పడ్డాకే, ఆర్టీసీ యాజమాన్యం కొత్తపోకడలు పోతోందన్నారు

## బుజ్జగింపులు... బ్రతిమాలుళ్లు...

విజయవాడ, మార్చి 8, ఏపీలో ఎన్నికల వేడి మొదలైంది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వివిధ పార్టీల నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. అటు అధికార పార్టీ అయిన వైసీపీ నేతల తమదైన శైలిలో ముందుకు వెళుండగా, ఇక ధీటుగా ఎదుర్కొనే టీడీపీ పార్టీ కూడా కొత్త వ్యూహాలు రచిస్తోంది. మొదటి విడతలో 94 స్థానాలకు టీడీపీ అభ్యర్థులను ప్రకటించగా, జనసేన పార్టీ 24 అసెంబ్లీ, 3 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తుందని పవన్ కళ్యాణ్ కూడా ప్రకటించారు .మొత్తం 24 స్థానాల్లోనూ ఐదు స్థానాలకు అభ్యర్థులు ఎంపికను పూర్తి చేసింది జనసేన. ఆయా అభ్యర్థుల వివరాలను స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రకటించారు. మిగిలిన 19 మంది అభ్యర్థులపై పవన్ కళ్యాణ్ త్వరలో ప్రకటించనున్నారు. అయితే మొదటి జాబితాలో టికెట్ దక్కనివారికి చంద్రబాబు బుజ్జగించే పనిలో పడ్డారు. పవన్ కళ్యాణ్ టికెట్ దక్కని ఆశవాహులు ఒక్కొక్కరుగా చంద్రబాబు నివాసానికి క్యూ కడుతున్నారు. టిడిపికే కాకుండా జనసేనకు టికెట్లు కేటాయించిన స్థానాల్లోని మహిళతోపాటు టిడిపిలో ఒకరి కంటే ఎక్కువ ఆశావహులకు ఉన్న స్థానాల్లోని అభ్యర్థులను కూడా పిలిపించి స్వయంగా చంద్రబాబు మాట్లాడుతున్నారు. టికెట్ రాని వారు ఎలాంటి టెన్షన్ పడవద్దని వారిని బుజ్జగింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏదో విధంగా వారికి సర్ది చెప్పి పంపిస్తున్నారట. ఇక బుధవారం మరి కొంతమంది ఆశావహులు చంద్రబాబుతో భేటీ అయ్యారు. అనకాపల్లి టీడీపీ ఇన్ చార్జి పీలా గోవింద్ చంద్రబాబును కలిశారు. ఇప్పటికే అనకాపల్లి టిక్కెట్లు జనసేన కేటాయించారు. దీంతో పీలా గోవింద్ కు చంద్రబాబు సర్ది చెప్పారు. మాజీ మంత్రులు కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ లు కూడా చంద్రబాబుతో విడివిడిగా భేటీ అయ్యారు.ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయం మరింతగా వేడెక్కుతోంది. ఎవరికి వారు పవులు కదుపుతున్నారు. ఎలాగైనా ఈ సారి అధికారంలోకి రావాలని టీడీపీ ఉవ్విళ్లూరుతోంది. ఇతర పార్టీలలో ఉన్న నేతలను పచ్చ పార్టీలోకి లాగేందుకు గాలం వేస్తున్నారు. ఇక వసంతకృష్ణ ప్రసాద్, దేవినేని ఉమా, బొమ్మసాని సుబ్బారావు.. ముగ్గురు నేతల మెడలో పసుపు కండువా ఉన్నా ముగ్గురు నేతల తీరు మైలవరం నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లకు అంతుపట్టడం లేదు. ఈ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ బీఫామ్ అందుకునేది ఎవరు? ఒకరికి టికెట్ లభిస్తే మిగతా ఇద్దరు సహకరిస్తారా? లేదా అన్నది సైకిల్ పార్టీలో చర్చనీయాంశంగా మాఇంది. మారింది. టికెట్ తనకే అని ఆశలు పెట్టుకున్న వసంత కృష్ణప్రసాద్ బొమ్మసాని సుబ్బారావుతో భేటీ అయ్యారు. త్వరలో దేవినేనితోనూ భేటీ అవుతానని నేతలు చెబుతున్నారు. అయితే బొమ్మసాని మాత్రం మైలవరంలో వసంత కృష్ణ ప్రసాద్‌ను టీడీపీ కార్యకర్తలు యాక్సెప్ట్ చేసే పరిస్థితి లేదని అంటున్నారు.

# వివేకా హత్య కేసు నిందితులు ఎవరు...

కడప, మార్చి 8,వైఎస్ వివేకా కేసులో సీబీఐ ఛార్జిషీట్లు, సి.ఎం. జగన్, ఎం.పి. అవినాష్ రెడ్డి సహా వైఎస్ కుటుంబంవైపే వేళ్లన్నీ చూపిస్తున్నాయి. వివేకా కుమార్తె సునీతారెడ్డి ఢిల్లీ ప్రెస్ మీట్ వైసీపీలో కలకలం రేపుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే సొంత జిల్లా కడపలో సైతం వైసీపీ గెలుపు కష్టంగా మారబోతోంది. ఈ నేపథ్యంలో వివేకా హత్య ఎవరికి అవసరం అన్న కోణంలో ప్రచారాన్ని మార్చేందుకు వైఎస్ భారతి ఆధ్వర్యంలోని సాక్షి పత్రిక ఓ తప్పుడు కథనాన్ని వండివార్చింది. గతంలో వివేకా హత్యకు చంద్రబాబే కారణం అన్నట్లు నారాసుర రక్తచరిత్ర అంటూ కథనాలు రాసిన సాక్షి.. ఇప్పుడు తిరిగి అలాంటి పరిస్థితులే వచ్చేసరికి మరోసారి అదే ప్రచారం ప్రజల్లోకి పంపేందుకు ప్రయత్నిస్తోంది.వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయ సాయి రెడ్డి కూడా వివేకానంద రెడ్డి గుండెపోటుతో మరణించినట్టు మీడియాకు తెలిపారు.అనంతరం హత్యంటూ మీడియా సమావేశంలో టీడీపీ మీద అనుమానం వ్యక్తం చేస్తూ మాట్లాడారు.అప్పటి సీఎం చంద్రబాబు, నారా లోకేష్, మంత్రి ఆది నారాయణ రెడ్డి మీద తమకు అనుమానాలున్నాయని అన్నారు. కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.వైఎస్ వివేకానందరెడ్డికి, కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డికి మధ్య ఉన్న విభేదాల వల్లే ఈ హత్య జరిగిందని అప్పటి టీడీపీ ప్రభుత్వంలోని మంత్రి ఆదినారాయణ రెడ్డి ఆరోపించారు.వివేకా మృతి కేసు విచారణకు చంద్రబాబు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది.వివేకాది 'మర్డర్ ఫర్ గెయిన్'(లబ్ధి కోసం హత్య).ఎంపీ సీటు కోసమే ఈ హత్య జరిగిందా? అంటే.. లబ్ధి అవినాష్‌కు కలిగిందనేగా?!

అవినాష్ మాత్రం 'మర్డర్ ఫర్ గెయిన్' వివేకా కూతురుకు, అల్లుడికి అనే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అదే సాక్షి పేపర్‌లో నింపేశారు. వివేకా ఒక ముస్లిం మహిళను పెళ్లి చేసుకున్నారని, ఆమెకు పుట్టిన కుమారుడిని రాజకీయ వారసుడిగా ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారని, అంతేకాకుండా.. వివేకా తన పేరును కూడా ముస్లిం పేరుగా మార్చుకున్నాడని అవినాష్ చెప్పుకొచ్చారు.ఈ క్రమంలో వివేకా ఆస్తులన్నీ ముస్లిం భార్య కుటుంబానికి వెళ్లిపోతాయని, రాజకీయ వారసులుగా వస్తారని భావించిన వివేకా కుమార్తె సునీత, ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి కుట్ర చేశారంటూ సాక్షి ప్రచారం చేస్తోంది. హత్య జరిగిన ప్రాంతంలో లెటర్‌ను మాయం చేశారని, హత్య వెనుక ఆస్తి తగాదాలు ఉన్నాయని సాక్షిలో రాశారు.

అయితే.. ఈ 'మర్డర్ ఫర్ గెయిన్'లో సందేహాలు అనేకం ఉన్నాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

1) వివేకా ముస్లిం మహిళను పెళ్లి చేసుకున్నది ఇప్పుడు కాదు. వైఎస్ హయాంలోనే ఆయన రహస్యంగా పెళ్లి చేసుకున్నారు. తర్వాత.. కోర్టు జోక్యంతో అందరికీ తెలిసిందే.

2) అప్పట్లోనే భరణం కింద.. ఆమెకు కొంత భూమిని ఇచ్చేశారు. సో.. ఈ విషయంలో ఆస్తి తనకు అవసరం లేదని ముస్లిం భార్య అఫిడవిట్ కూడా దాఖలు చేసింది.

3) వివేకా హత్య తర్వాత.. ముస్లిం భార్య వచ్చి.. ఆయన పార్థివ దేహాన్ని చూసివెళ్లారు. ఆమె ఎవరిపైనా అనుమానాలు వ్యక్తం చేయలేదు. మరి ఆమెకు లేని అనుమానాలు.. అవినాష్‌కు ఎందుకు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఏదేమైనా.. వివేకా కేసు మాత్రం ఇప్పట్లో కొలిక్కి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని అంటున్నారు.కడప ఎంపీ సీటు హత్యకు దారి తీసిందనే గతంలో సీబీఐ వాదన వినిపించింది.

వివేకా హత్య కేసు: సీబీఐ తుది చార్జిషీట్

1. వివేకా హత్యకు వైఎస్ అవినాష్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి కుట్ర చేశారని సీబీఐ తెలిపింది. హత్యకు సంబంధించిన కుట్ర కోణాన్ని వెల్లడిస్తూ సీబీఐ తాజా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో నిందితులుగా,అనుమానితులుగా ఉన్న పలువురి పేర్లు,

వారి పాత్రను కూడా సీబీఐ పేర్కొంది. కుట్ర, హత్య సాక్ష్యాల చెరిపివేతను సీబీఐ కోర్టుకు వివరించింది. గూగుల్ టేక్ అవుట్, ఫోన్ల లొకేషన్ డేటాలు, ఫొటోలను సమర్పించింది. వివేకా పీఏ కృష్ణారెడ్డిపై అనుమానాలు ఉన్నప్పటికీ తగిన ఆధారాలు లభించలేదని తెలిపింది. వివేకా హత్య తర్వాత ఆధారాల ధ్వంసం విషయంలో వైఎస్ భాస్కర్ రెడ్డి సోదరుడు మనోహర్ రెడ్డి కూడా సహకరించినట్లు సీబీఐ పేర్కొంది. హత్య కుట్ర విషయంలో మాత్రం ఆయన ప్రమేయంపై ఆధారాలు లభించలేదని తెలిపింది.

వివేకా హత్య జరిగిన సమయంలో ఆయన ఇంట్లో వైఫై రూటర్‌కు కనెక్ట్ అయిన ఫోన్లు, వాటి లొకేషన్లు తెలుసుకుంటున్నట్లు సీబీఐ పేర్కొంది. అలాగే వివేకా రాసిన లేఖపై వేలిముద్రల్ని గుర్తించేందుకు నిన్ హైడ్రిన్ పరీక్ష చేశారు.గూగుల్ టేక్ అవుట్ ఆధారంగానే కడప ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డిని నిందుతులుగా పేర్కొంది. "వివేకా ఇంట్లో 2019, మార్చి 14 అర్ధరాత్రి దాటిన తర్వాత సునీల్ యాదవ్ లేడు. 2019, మార్చి 15న ఉదయం 8.05 గంటలకు వివేకా ఇంటి బయట, 8.12 గంటలకు ఇంటిలోపల ఉన్నాడు.వివేకా హత్య కేసు ఏపీ ఎన్నికల్ని శాసించబోతోందనుకోవచ్చు. సునీత కూడా ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి మీరీ చెప్పేశారు. అన్నకు ఓటు వేయవద్దని. 8 కోట్ల రూపాయల భూమి సెటిల్ మెంట్ కోసమో, లేక ఎంపి సీటు కోసమే వివాదం అయితే వుంది. ఆ వివాదం 2019 ఎన్నికలు, 2024 ఎన్నికల్లోనూ కీలకం కానుంది.

## 2024 దిశా, దశ... చెప్పే ఎన్నికలు

విశాఖపట్టణం, మార్చి 8,ఎన్నికల సమయంలో అధికార, విపక్షాలు ఎన్నో రకాల హామీలు ఇస్తాయి. ఇది ప్రజల భవిష్యత్తును తేల్చే ఎన్నిక అంటూ ప్రతిపక్షం చెబుతుంది. ప్రజలకు మంచి భవిష్యత్తు ఇస్తున్నామని అధికార పక్షం చెప్పుకొస్తుంది. ప్రతి ఎన్నికల్లోనూ వినిపిస్తుంటాయి ఈ మాటలు. ఇప్పుడు ఎన్నికల సమీపిస్తుండడంతో మరోసారి ఇవే మాటలు వినిపిస్తున్నాయి.సంక్షేమము, అభివృద్ధి అన్న మాటలు చుట్టూ ఇప్పుడు ఎన్నికలు తిరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు వాటిని మేనిఫెస్టోలో చేర్చుతున్నాయి. ఆకర్షణ పథకాలతో పాటు అభివృద్ధిపై హామీలు ఇస్తున్నాయి. దీంతో ప్రజలు ఒక రకమైన కన్ఫ్యూజన్లో ఉన్నారు.ఏపీ సీఎం జగన్ విశాఖను అభివృద్ధి చేస్తానని చెప్పుకొస్తున్నారు. మరోసారి అధికారంలోకి వస్తే విశాఖలోనే ప్రమాణస్వీకారం చేస్తానని తేల్చి చెబుతున్నారు. అయితే విశాఖను కొత్తగా అభివృద్ధి చేసేందుకు ఏమీ లేదు. ఇప్పటికే అది అభివృద్ధి చెందిన నగరం. అయితేఅభివృద్ధి కంటే జగన్ సంక్షేమానికి ప్రాధాన్యమిస్తారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేశారు. అభివృద్ధి లేదనే అపవాదును మూటగట్టుకున్నారు. అందుకే అభివృద్ధి చెందిన విశాఖ నగరాన్ని రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. ఖర్చు లేకుండా చూసుకోవాలని భావిస్తున్నారు. అలా మిగిలిన ఖర్చుతో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేయాలని భావిస్తున్నారు. అందుకే విశాఖకు ఎనలేని ప్రాధాన్యమిస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వస్తే విశాఖను రాజధానిగా చేసుకుని సంక్షేమాన్ని పెద్ద ఎత్తున అమలు చేయాలని ప్లాన్ చేసుకున్నారు.ఇక చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. సహజంగా చంద్రబాబు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తారు. 2014లో అమరావతి పైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. రాజధానిని అభివృద్ధి చేస్తే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించారు. సంక్షేమాన్ని మరిచిపోయారు. ఇప్పుడు సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తానని చెబుతున్నారు. అమరావతికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ఎలా చేస్తారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మిగిలింది.సామాన్యుడు మాత్రం అభివృద్ధిని కోరుకుంటున్నాడు. సంక్షేమ పథకాలను కొనసాగించాలని భావిస్తున్నాడు. అద్భుతమైన రాజధానిని నిర్మించాలని కోరుతున్నాడు. అయితే అవశేష ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వనరులతో ఇది సాధ్యమా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అయితే సామాన్యుడు కోరుతున్నట్టు ఇవన్నీ సాధ్యపడే పని కాదు. అయితే ఒక్క విధంగా చెప్పాలంటే ఆంధ్ర భవిష్యత్తును తీర్చిదిద్దే ఎన్నికలు ఇవే. ఒకరు గెలిస్తే అభివృద్ధి, మరొకరు గెలిస్తే సంక్షేమం అన్న రీతిలో పాలన సాగించే అవకాశం ఉంది.

## భూకైలాసంలో.. మహాశివరాత్రి పర్వదినం

తిరుపతిజిల్లా,శ్రీకాళహస్తి ముక్కంటి ఆలయంలో శివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని వివిధ రకాల పూలతో పండ్లతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నైనానందకరంగా ముస్తాబు చేశారు. ఉదయం రెండు గంటల నుంచి స్వామి,అమ్మ వార్ల దర్శనార్థం భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం ఓంకార నామస్మరణలతో మారుమ్రోగుతుంది. శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, నిర్వహించారు. స్వామివారు భక్తులకు వాయులింగంగా ముక్కంటిగా భక్తులకు దర్శనమిస్తూ కరుణిస్తున్నారు. అమ్మవారు జ్ఞానాంబికాదేవిగా భక్తుల మొర ఆలకిస్తూ కల్పవల్లిగా దర్శనమిస్తున్నారు.ఆలయ ఈవో నాగేశ్వరరావు మాట్లాడుతూ... మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లక్ష మంది భక్తులు స్వామి అమ్మవాలను దర్శించుకుంటారని, ఉదయం రెండు గంటల నుంచి భక్తులకు దర్శన సదుపాయం కల్పించామన్నారు. సర్వదర్శనంతో పాటు రూ.50, రూ.200, రూ.500ల టికెట్లతో ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు.భక్తులకు మహాలఘు దర్శన ఏర్పాట్లు నిర్వహించామన్నారు. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ల నందు మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు పాలు లాంటి సదుపాయాలు కల్పించామని, సర్వదర్శనం శీఘ్రంగా అయ్యే విధంగా కార్యాచరణ చేపట్టామని తెలియజేశారు.

## శివాలయాలలో భారీ క్యూలు

ఏలూరు, మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలకు భక్తులుపోటెత్తుతున్నారు. పంచారామ క్షేత్రాల్లో పరమ శివుణ్ణి దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండి భారీ క్యూ ఏర్పాడింది. భీమవరం లోని సోమారామం, పాలకొల్లులోని క్షీరారామం లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేలాదిగా తరలి వస్తున్న భక్తులకు అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

## శ్రీముఖలింగేశ్వర ఆలయంలో వైభవంగా శివరాత్రి వేడుకలు

శ్రీకాకుళం భారత దేశంలో అత్యంత చారిత్రక నేపథ్యం, పురాణ ప్రాసస్యత కలిగిన శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం శ్రీముఖలింగంలో వెలసిన శ్రీముఖలింగేశ్వర ఆలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న ప్రత్యేక పూజల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి విశేషంగా భక్తులు పాల్గొంటున్నారు.ఈ ఆలయ నిర్మాణం క్రీస్తుశకం 720-1450 వరకు కలింగ దేశమును చాలా కాలం పాలించిన గంగ వంశరాజులు నిర్మించారని చారిత్రిక కథనం. ఆంధ్ర-ఒడిషా సాంస్కృతిక సంపదగా ఈ ఆలయం విరాజిల్లుతుంది. శ్రీముఖలింగం అనగా పరమేశ్వరుని యొక్క ముఖం లింగం కనిపించుట అని అర్థం. ఇది దక్షిన కాశీగా కూడా ప్రసిద్ధి చెందిన పురాతన పుణ్యక్షేత్రం.

## యువకుల ఫ్లాష్ మాబ్

విశాఖపట్నం,విశాఖలో యువతరం ఫ్లాష్ మాబ్ డాన్స్ తో అదరగొట్టింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఫ్లాష్ మాబ్ డాన్సులతో ఆకట్టుకున్నారు.నేటి ఆధునిక యుగంలో మహిళలు సాదిస్తున్న విజయాలను చాటి చెబుతూ విద్యార్థులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.థీమ్ మ్యూజిక్ కు తగ్గట్టుగా స్టెప్పులు వేస్తూ కేరింతలు కొడుతూ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.తలచుకుంటే ఏదైనా సాదించవచ్చే లక్ష్యంతో ముందుకు సాగుతున్న నారీ మణుల కీర్తి ప్రతిష్టతను విద్యార్థులు తమ నృత్యాల ద్వారా విశ్వవ్యాప్తి చేశారు.విద్యార్థుల నృత్యాలను తిలకించేందుకు భారీగా విద్యార్థులు తరలిరావడంతో సందడి నెలకొంది

## ఏపీలో దబిడి..దబిడేనా

అనంతపురం, మార్చి 8, ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో రాజకీయ పార్టీల పొత్తులపై చర్చ జరుగుతుంది. టీడీపీ, జనసేన ఇప్పటికే పొత్తులో ఉన్నాయి. బీజేపీలో కూడా త్వరలో కూటమిలో చేరే అవకాశముంది. దీంతో ఈ కూటమి బలమెంత? రానున్న ఎన్నికల్లో ఏ మేరకు ఫలితాలను సాధిస్తుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అంటే 2014 రిజల్ట్ రిపీట్ అయ్యే అవకాశముందన్న విశ్లేషణలు కూడా వినపడుతున్నాయి. జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరగకపోవడం, రాజధాని నిర్మాణం లేకపోవడం, పోలవరం నిర్మించకపోవడం వంటి కారణాలతో ఈ కూటమికే ప్రజలు మొగ్గు చూపే అవకాశముందన్న చర్చ పొలిటికల్ కారిడార్ లో జరుగుతుందిమూడు పార్టీలూ మూడు రకాలైన సమర్థత కలిగి ఉండటంతో కొంత అనుకూలత ఉందన్నది ఆ పార్టీ నేతల విశ్వాసం. తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే చంద్రబాబు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన అనుభం రాష్ట్రానికి అవసరం అని అందరూ భావిస్తారు. విజన్ ఉన్న నేతగా ఆయనకు పేరు. అంతే కాదు.. నిరంతరం అధికారుల చేత పనిచేయించే ముఖ్యమంత్రిగా పేరుంది. రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేసే ముఖ్యమంత్రిగా ఆయనకు ప్రజల్లో బలమైన పేరుంది. అంతే కాదు ఐదు దశాబ్దాల టీడీపీని ఒంటి చేత్తో నడిపించడమే కాకుండా, ఆ పార్టీకి గ్రామ స్థాయిలో ఉన్న క్యాడర్, బూత్ లెవెల్‌లో ఉన్న పటిష్టమైన ఓటు బ్యాంకు వంటి సానుకూల అంశాలుగా చూడాల్సి ఉంటుంది. చంద్రబాబును చూసే ఓటు వేసే వారున్నారంటే అతి శయోక్తి ఎంత మాత్రం లేదు. ఆయన నాయకత్వం, సమర్థత మీద అంత విశ్వాసం ఉంది. ఇక మరో పార్టీ జనసేన. పవన్ కల్యాణ్ సినీ గ్లామర్ మాత్రమే కాదు.. ఆయన సామాజికవర్గం ఓట్లు కూడా ఈ కూటమికి అనుకూలించే అంశాలు. ఏపీలో కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువ. ఎలాగైనా ఈసారి పవన్ కల్యాణ? కు చెందిన పార్టీ అధికారంలోకి రావాలని కోరకుంటున్నారు. ఆ ఒక్క కోరిక చాలు గంపగుత్తగా ఈ కూటమికి చేరతాయనడానికి. కాపు యువతతో పాటు ఎక్కువ మంది ఈసారి పవన్ ప్రభుత్వంలో భాగస్వామి కావాలని కోరుకుంటున్నారు. మరోవైపు ఆయన సినీ హీరోగా అభిమానులకు కొదవలేదు. లక్షల్లో ఉన్న అభిమానులు ఆయనను ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తుంటారు. అందుకే పవన్ కల్యాణ్ ఈ కూటమిలో అతి పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పాల్సిన పనిలేదు. ఆయన సభలకు స్వచ్ఛందంగా పెద్దయెత్తున యువత తరలి రావడమే ఇందుకు నిదర్శనం. కూటమిలోకి చేరుతుందని భావిస్తున్న మరొక పార్టీ భారతీయ జనతా పార్టీ. బీజేపీకి ఏపీలో ఒక్క శాతం కూడా ఓటు బ్యాంకు లేదు. అయితే మోదీ చరిష్మా మాత్రం పెద్ద అస్సెట్ అని చెప్పాలి. ఆయనకు అన్ని వర్గాల్లో తిరుగులేని ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా హిందూ ఓటర్లు మోదీని తమ ఇంట్లో మనిషిగా చూడటం ప్రారంభమయిన తర్వాతనే బీజేపీ రెండుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈసారి అయోధ్య ఆలయనిర్మాణం, బాలరాముడి విగ్రహ ప్రతిష్ట మరింత క్రేజ్‌ను పెంచాయి. దీంతో చంద్రబాబుకు, పవన్ కు ఉన్న పట్టుకు తోడు మోడీ ఇమేజ్ తోడు అయితే ఇక తిరుగుండదన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే ఓట్లు బదిలీ కావడం, పార్టీ నేతలు సమన్వయంగా పనిచేయడం, కార్యకర్తలు శ్రమించి బూత్ లెవెల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేయడం వంటివి చేస్తే వీళ్ల కాంబినేషన్ రిపీట్ అవుతుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## రామచంద్రపురం టిక్కెట్ సుబ్రహ్మణ్యంకే ఇవ్వాలి

**టిడిపి శెట్టిబలిజ నాయకులు, కార్యకర్తల డిమాండ్**

కొత్తపేట...టిడిపి అసెంబ్లీ టిక్కెట్లలో శెట్టిబలిజలకు సముచిత స్థానం కల్పించాలని టిడిపి శెట్టిబలిజ సామాజిక వర్గ నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో టిడిపి శెట్టిబలిజ వర్గీయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రాష్ట్ర టీడీపీ శెట్టిబలిజ కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఇటీవల టిడిపి జనసేన ప్రకటించిన సీట్లలో కనీసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క సీటు కూడా శెట్టిబలిజలకు కేటాయించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటే నిలిచిన శెట్టిబలిజలకు తగిన ప్రాధాన్యత కల్పించకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వైసీపీలో ఇప్పటివరకు ప్రకటించిన సీట్లలో మూడు అసెంబ్లీ రెండు ఎంపీ సీట్లను శెట్టిబలిజలకు కేటాయించారన్నారు.ఆ పార్టీకి ధీటుగా కాకపోయినా కనీసం రెండు అసెంబ్లీ సీట్లను ఒక ఎంపీ స్థానం అయినా శెట్టిబలిజలకు కేటాయిస్తే తమ సామాజిక వర్గీయుల్లో ఓట్లను అడిగేందుకు వీలుంటుందనీ అన్నారు. ఇప్పటికైనా టిడిపి, జనసేన అధినాయకులు స్పందించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీసీల్లో అత్యధిక సంఖ్యలో ఉన్న శెట్టిబలిజలకు కనీసం రెండు అసెంబ్లీ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. రెండు అసెంబ్లీ సీట్లను తమ వర్గీయులకు ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి తమ సత్తా ఏంటో చూపిస్తామని చెప్పారు. అలాగే రామచంద్రపురం నియోజకవర్గంలో టిక్కెట్ ను రెడ్డి సుబ్రహ్మణ్యం కు కేటాయించాలని కోరారు. రామచంద్రపురం నియోజకవర్గం లో పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు రెడ్డి సుబ్రహ్మణ్యం పార్టీ నీ తన భుజాలపై వేసుకుని పార్టీని ముందుకు నడిపించారన్నారు. అలాంటి వ్యక్తికి ఇప్పటివరకు సీటు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు .

## నగరి ప్రభుత్వ ఉద్యోగస్తులకు, ప్రభుత్వ మహిళా టీచర్లకు మంత్రి రోజా తాయిలాలు

చిత్తూరు,మహిళా దినోత్సవం సందర్భంగా నగరి నియోజకవర్గంలో మహిళా టీచర్లకు చీర జాకెట్టు స్వీట్ బాక్స్ తో పాటు వాళ్ళు కోరుకున్న ఆహారాన్ని రోజా వడ్డించారు. అంతే కాకుండాఈ మీటింగ్ కు హాజరుకానిచో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని టీచర్ల గ్రూపుల వాట్సాప్ లలో ఆదేశాలను జారీ చేసారు. అంగనవాడి కార్యకర్తలకు ఆశ వర్కులకు స్వీట్,గిఫ్ట్ బాక్స్ లను అందజేశారు. పుత్తూరు మండలంలో గోవిందమ్మ గుడి వద్ద రోజా భర్త ఆర్కే సెల్వమణి కులానికి సంబంధించిన మొదలియార్ వర్గానికి విందు భోజనాలతో పాటు చీర జాకెట్ ఇస్తూ తన భార్యను మరో పర్యం గెలిపించాలంటూ కోరారు. రో జా కులానికి సంబంధించిన వన్నెకుల క్షత్రియరెడ్డి వర్గానికి సంబంధించి వారికి పుత్తూరు మండలం నేసనూరు వద్ద కళ్యాణ మండపం కట్టిస్తానని భూమి పూజ చేసి వారిని కూడా కోరారు. నగరి నియోజవర్గంలోని బ్రాహ్మణ వర్గానికి సంబంధించిన 118 బ్రాహ్మణులను పిలిపించి వారికి కూడా తాయిలాలు అందజేశారు. అదేవిధంగా నగిరి నియోజకవర్గంలోని ఒక వర్గానికి సంబంధించిన మీడియా మిత్రులను పిలిచి కుటుంబ సమేతంగా వెళ్లిన విలేకరులకు పట్టు వస్త్రాలు చీరజాకెట్టు గిఫ్ట్ బాక్స్ అందజేశారు. గత వారం రోజుల నుండి నగిరి నియోజకవర్గం లోని అనేక కుల సంఘాల అయితే నేమి ఉపాధ్యాయ వర్గాలు అయితేనేమి అంగన్వాడి వర్కర్లు అయితేనేమి సామాజిక కుల సమీకరణల భాగముగా కొన్ని కులాలకు కళ్యాణ మండపాలను కొన్ని కులాలకు మంత్రి ఆర్కే.రోజా హామీలిస్తున్నారు.

## క్షీరా రామలింగేశ్వర ఆలయంలో శివరాత్రి శోభ

పాలకొల్లు,పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు.పంచారామ క్షేత్రమైన క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయానికి శివరాత్రి మహోత్సవ శోభ సంతరించుకుంది. వేకువజాము నుంచి భక్తులు వేల సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్ లో వేచి ఉన్నారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ స్వామి వారి దర్శనం చేసుకుంటున్నారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్వామి వారికి మూలవిరాట్ కు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. పెద్దసంఖ్యలో విచ్చేసిన భక్తుల శివ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగుతోంది. త్రేతాయుగంలో శ్రీరామచంద్రమూర్తి ప్రతిష్టించబడిన శివలింగం ఇది. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ పాసుపతాభిషేకం, లక్షపత్రి పూజ, లక్ష బిల్వార్చన పూజలు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ప్రారంభమవుతాయి. రాత్రి 8 గంటలకు అఖండ జగత్ జ్యోతిని వెలిగిస్తారు. అర్ధరాత్రి లింగోద్భావ కాలంలో స్వామి వారికి శ్రీశైలం మల్లన్నకు తరహాలో పాగా అలంకరణ జరుగుతుంది.

## కోనసీమలో శివరాత్రి వేడుకలు

కోనసీమ,మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తపేట నియోజకవర్గంలో శైవక్షేత్రాలు శివ నామస్మరణతో మార్మోగాయి. తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించి సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముఖ్యంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రమైన కొత్తపేట మండల పరిధిలోని పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామి దేవాలయానికి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం భక్తులు వేకువ జామునుండే బారులు తీరారు. వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు.

## కొలికపూడికి రాజేష్ కి తేడా ఏంటో...

విజయవాడ,మార్చి 8, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీలో ఇద్దరు వ్యక్తులకు అనూహ్యంగా టిక్కెట్లు దక్కాయి. ఒకరు టీవీ డిబేట్లో పాల్గొనే కొలికిపూడి శ్రీనివాసరావు, మరొకరు యూట్యూబర్ మహాసేన రాజేష్. దాదాపు ఇద్దరూ దూకుడు కలిగిన నేతలే. ఇద్దరి లక్ష్యము ఒక్కటే. బలమైన వాదాన్ని వినిపించగలరు. ఆవాదంతోనే తెలుగుదేశం పార్టీకి దగ్గరయ్యారు. టిక్కెట్లు దక్కించుకున్నారు. కానీ ఇందులో మహాసేన రాజేష్ కు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. గతంలో ఆయన దూకుడుతనం ఇబ్బందిగా మారింది. టిడిపి, జనసేన శ్రేణులతో పాటు హిందుత్వ సంస్థలు ఆయనను వ్యతిరేకించాయి. దీంతో పోటీ నుంచి తప్పుకోవాల్సిన అనివార్య పరిస్థితి మహాసేన రాజేష్ కి ఎదురయింది.గతంలో మహాసేన రాజేష్ తన దళిత వాదాన్ని వినిపించే క్రమంలో పెద్ద ఉద్యమకారుడుగా మారారు. ఆ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లే క్రమంలో పురుష పదజాలంతో చాలా రకాల మాటలు అనేశారు. దళితుల పట్ల జరిగిన ఘటనల విషయంలో మోతాదుకు మించి మాట్లాడేశారు.

ఏ యూట్యూబ్ ఛానల్ ద్వారా సక్సెస్ అయ్యారో.. అదే యూట్యూబ్ ఛానల్ వీడియోలు ఆయన రాజకీయ ఉన్నతికి అడ్డంకిగా మారాయి. అంతకుమించి రాజకీయ అడుగులు వేసే ముందు.. గతంలో తన ద్వారా జరిగిన తప్పిదాలను సరి చేసుకునే ప్రయత్నం మహాసేన రాజేష్ చేయలేదు.సామాజిక మాధ్యమాల ద్వారా రాజేష్ చేపట్టిన ఉద్యమం.. తన ఉన్నతికి అడ్డంకిగా మారడం గమనించాల్సిన విషయం.మహాసేన రాజేష్ తో పోల్చుకుంటే కొలికపూడి శ్రీనివాసరావు చాలా తెలివైనవాడు. ముందు చూపుతో ఆలోచించగల నేర్పరి. వాస్తవానికి ఆయన వైసీపీ ఫాలోవర్. కానీ అమరావతికి వ్యతిరేకంగా జగన్ మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్న తరువాత శ్రీనివాసరావు చాలా వేగంగా ఆలోచించడం ప్రారంభించారు. అమరావతి రైతు ఉద్యమం వైపు అడుగులు వేశారు. ఆ ఉద్యమానికి బలంగా అండగా నిలిచారు. ఏకంగా టీవీ డిబేట్లోనే అమరావతిపై హేళనగా మాట్లాడిన వారి చెంప చెల్లుమనిపించారు. ఇది సహజంగానే రాజకీయ పార్టీలను ఆకర్షిస్తుంది. అదే దూకుడును కనబరిచిన కొలికపూడి ముందుగా టిడిపి శ్రేణుల మనసును ఆకట్టుకున్నారు. వారి నుంచి అభ్యంతరాలు రాకుండా జాగ్రత్త పడ్డారు. అటు అధినేత మనసును గెలుచుకున్నారు. ఇప్పుడు టిక్కెట్ దక్కించుకొని ఎటువంటి అభ్యంతరాలు రాకుండా చూసుకున్నారు. కొలికపూడి వ్యూహం చూస్తే ఒక పద్ధతి ప్రకారం ముందుకెళ్ళింది. కానీ మహాసేన రాజేష్ విషయంలో మాత్రం ఆ వ్యూహం బెడిసి కొట్టింది. కొలికపూడి కంటే మహాసేన రాజేష్ బలమైన ఉద్యమకారుడు అయినా.. దానిని తన సొంతానికి వాడుకోవడంలో మాత్రం ఫెయిల్ అయ్యారు. శ్రీనివాసరావు సక్సెస్ అయ్యారు

## యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాః.స్త్రీలను గౌరవించే చోటే అభివృద్ధి సాధ్యం.... చినబుజ్జి



బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి 8 మార్చి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గ్రామ ఉపసర్పంచ్ పడాల వెంకటరామారెడ్డి చిన్న బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా శుక్రవారం పందలపాక గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా గ్రామ మహిళ ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ మచ్చ పాప మూడవ వార్డ్ నెంబర్ యమాల చిన్నమ్మ 11 వార్డ్ నెంబర్ బద్దిరెడ్డి చైతన్య 13 వ వార్డు నెంబర్ కుక్కల విమల లను సత్కరించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచి చిన్న బుజ్జి మాట్లాడుతూ యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాః! స్త్రీలను గౌరవించే చోటే అభివృద్ధి సాధ్యమవుతుందని స్త్రీ తల్లిలా లాలిస్తుంది... చెల్లి లా తోడుంటుంది... భార్య గా బాగోగులు చూస్తుంది.... కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుంది... అంతటి గొప్ప స్త్రీ మూర్తికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలందరికీ నా పాదాభివందనం అని స్త్రీ లేనిది జననం లేదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. సమాజంలో మహిళలకు మరింత ప్రోత్సాహం అవసరమన్నారు. స్త్రీ ఉంటే సమాజం మనుగడ ఉంటుందని, రోజు రోజుకు ఆడపిల్లల సంఖ్య తగ్గడం ప్రమాదకరమన్నారు. మహిళలు తమ చుట్టూ వారే రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడు నాలుగో వార్డ్ నెంబర్ మల్లిరెడ్డి వీర దుర్గా ప్రసాద్ (దొరబాబు) ఆరో వార్డ్ నెంబర్ గుల్లపల్లి వీర రాఘవ మరియు పంచాయతీ కార్యదర్శి ఎం వి వి ప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ కే మానస లైబ్రేరియన్ ఆర్ బాల శ్రీరాములు సచివాలయం సిబ్బంది ,ఆశ వర్కర్స్ , వాలంటీరు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా జనసైనికుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



బిక్కవోలు శ్రీ ప్రస్థానం ప్రతినిధి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఇల్లపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న కోటిలింగాల శివాలయం వద్ద శివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు దాహం తీర్చేందుకు జనసేన పార్టీ కట్టమనేని బాలు ఏర్పాటు చేసిన మజ్జిగ నిమ్మరసం పంపిణీ కార్యక్రమాన్ని అనపర్తి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా మర్రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడంలో జనసేన ముందుంటుందని మా నాయకుడు చెప్పిన విధివిధానాలతోనే జనసైనికులుగా ముందుకు వెళతామని తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నియమింపబడ్డ నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి పూర్తి మద్దతు తెలిపి అతని విజయానికి కృషి చేయాలని జన సైనికులకు పిలుపునిచ్చారు నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామూర్తులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రావాడ నాగు, మండల అధ్యక్షులు జిందా వీరబాబు ముఖ్య అతిథులుగా మండల కమిటీ సభ్యులు మరియు ఇల్లపల్లి రంగాపురం జనసేన సైనికులు పాల్గొన్నారు

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు.

**శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు.**

**శివనామ స్మరణతో పూజలు నిర్వహిస్తున్న గంధం వీర రాఘవరెడ్డి, ఎల్వి రంగనాయకులు.**

నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం నాడు శివనామస్మరణతో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రుద్రవరం సమీపంలోని శ్రీ వాస పురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొలువైన మానస సరోవర లింగేశ్వర స్వామివారికి, నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ఉల్లెడ మల్లేశ్వరుడుకి, మండల కేంద్రంలోని భాస్కర నందీశ్వర ఆలయంలో కొలువైన ఈశ్వరునికి ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎల్వి రంగనాయకులు, పలు గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉపవాస దీక్షలతో శివునికి ధూప దీప నైవేద్యాల అర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ వాసాపర వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి దంపతులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ.

**భూమి పూజ చేస్తున్న విద్యుత్ అధికారులు**



.నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:- మండలం పరిధిలోని తిప్పారెడ్డిపల్లి లింగమయ్య స్వామి ఆర్చి దగ్గర సుమారు రూ3.5 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ రమణారెడ్డి మరియు కన్స్ట్రక్షన్ డి ఈ రాజేష్, ఆళ్లగడ్డ అసిస్టెంట్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ డి రవికాంత్ చౌదరి, రుద్రవరం అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ జీ రాఘవేంద్రారెడ్డి, మండల విద్యుత్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం వలన నాణ్యమైన విద్యుత్ రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించడం వలన రుద్రవరం మరియు ఆలమూరు సబ్ స్టేషన్ లకు ఓవర్ లోడ్ సమస్య తగ్గుతుందన్నారు. తిప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చాబోలు రమణయ్య అనే రైతు సర్వేనెంబర్ 16 /1 లో 0.55 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారన్నారు. దీంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో అధికారులు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ అధికారులు భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. త్వరలోనే సబ్ స్టేషన్ నిర్మాణము పూర్తి అయితే తిప్పారెడ్డిపల్లి, ఆర్ నాగులవరం, టి లింగం దిన్నె ,చందలూరు, ముత్తలూరు, నక్కలదిన్నె, నల్లవాగుపల్లి, తదితర గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి తన భూమిని దానంగా అందజేసిన తిప్పారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చాబోలు రమణయ్య, ఆయన కుమారులు మోహన్, రాజేష్, విద్యుత్తు కాంట్రాక్టర్ రజాక్ మియా, విద్యుత్ సిబ్బంది పలువురు గ్రామస్తులు రైతులు విద్యుత్ సబ్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి వారి సేవలో స్వచ్ఛంద సంస్థలు





సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:పంచారామ క్షేత్రం అయిన శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ చాళుక్య కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం వివిధ స్వచ్ఛంద సంస్థలు భక్తులకు విశేష సేవలు అందించాయి.నాగ చతుర్దశి రోజున మహాశివరాత్రి కావడంతో తెల్లవారుజాము నుంచి భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. లయన్స్ క్లబ్,ఉప్పు వారి సత్రం,కొండపల్లి కృష్ణమూర్తి బ్రదర్స్,ఫ్రెండ్స్ ఫరెవర్, భారతీయ స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో పాలు, రొట్టెలు,మజ్జిగ,పులిహోర, అల్పాహారం,త్రాగునీరు భక్తులకు అందజేశారు.ఇంకా మాదుగులమ్మ ఆలయం వద్ద రైతుల ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం,మజ్జిగ అందజేశారు.అదేవిధంగా వాసవి యూత్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఇంకా పట్టణం లోని గాంధీబొమ్మ సెంటర్లో యార్లగడ్డ వెంకట సుబ్బారావు మెమోరియల్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు.మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు సేవల నందించిన స్వచ్ఛంద సంస్థలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు, ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం తదితరులు అభినదించారు.

# ఆలూరు తెలుగుదేశం అభ్యర్థిగా వీరభద్ర గౌడ్ కు అధిష్టానం స్పష్టత ఇచ్చారనే తెలుగు తమ్ముళ్లు సంబరాలు



ఆలూరు ప్రస్థానం న్యూస్ మార్చ్ 08:- ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిగా వీరభద్ర గౌడ్ కు అధిష్టానం స్పష్టత ఇచ్చారనే సమాచారం తో శుక్రవారం ఆలూరు మండలంలో తెలుగుదేశం నాయకులు సంబరాలు జరుపుకున్నారు.బాణసంచా పేల్చి భారీగా ర్యాలీ నిర్వహించారు.వీరభద్ర గౌడ్ సేవలను తెలుగుదేశం అధినాయకత్వం గుర్తించి టిక్కెట్ ఇచ్చేందుకు నిర్ణయించడం హర్షనీయమన్నారు.ఈ సందర్భంగా ఆలూరు పట్టణం లో వాల్మికి మహర్షి,డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేశారు. అలాగే హోలహర్వి మండలం ఆయా గ్రామలు బీలేహాల్ ,పచ్చారపల్లి గ్రామంలో ( బి వి జి ) టీం తెలుగుదేశం నాయకులు తెలుగు తమ్ముళ్లు అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి. కేకు స్వీట్లు పంచుకొని తెలుగుదేశం పార్టీ పెద్దలు నారా చంద్రబాబు నాయుడు. ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వీరభద్ర గౌడ్ కు స్పష్టత ఇచ్చారనే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బివిజి టీం కృతజ్ఞతలు తెలిపి ఆలూరు నియోజకవర్గంలో అందరి సహకారంతో వీరభద్ర గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని వాల్మీకి లింగప్ప, షణ్ముఖ రెడ్డి, ఉచ్చిరప్ప, ఉమాపతి, ఎస్ పెద్దగాది,పచ్చారపల్లి చంద్ర ,అన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి, సి.ఎం.జగనన్న లక్ష్యం..

**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల, బిజెంద్రా రెడ్డి..**

దొర్నిపాడు, మార్చి:08, శ్రీ ప్రస్థానం న్యూస్ :- రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి, లక్ష్యంగా చేసుకుని సాగిస్తున్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రా రెడ్డి,పేర్కొన్నారు.. శుక్రవారము మండలం లో పలు అభివృద్ధి పనులకు మండల ఎంపిపి, గోపవరం అమర్నాథ్ రెడ్డి, జెడ్ పి టి సి. సభ్యురాలు శకుంతల రెడ్డి, తో కలిసి ప్రారంభించారు.. మండల పరిధిలో గల 9 గ్రామ సచివాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు మండలకేంద్ర మైనా దొర్ని పాడు లో సి.సి.రోడ్లు, భాగ్య నగరం గ్రామంలో సి సి.రోడ్లు, డ్రైనేజీ, కొండా పురం లో సి. సి. రోడ్లు, తో పాటు వైఎస్సార్ హెల్త్ క్లినిక్, బుర్రా రెడ్డి పల్లె గ్రామంలో వైఎస్సార్ రైతు భరోసా నూతన భవనం, చాక రాజు వేముల, గుండు పాపుల గ్రామాల్లో సి. సి. రోడ్లకు ప్రారంభోత్సవం గావించారు.. ఈ సంధర్బంగా ఆయన కు ఆయా గ్రామాల్లో నీ స్థానిక వైసిపి నాయకులు,కార్యకర్తలు, పూలమాలలు వేస్తూ శాలువాతో కప్పి ఘనంగా సన్మానించి సాదరంగా ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల నాగేశ్వర యాదవ్, సచివాలయం మండల కన్వీనర్ శివారెడ్డి, మండల వైసీపీ ప్రెసిడెంట్, కాకర్ల మోహన్ నాయుడు, వైసిపి ప్రెసిడెంట్, లక్కు చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ పి.శివారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎం లక్ష్మీదేవి, శీలం పార్వతి, హుసేని, సర్పంచులు పి మాధవి లత, లక్కు మాధవి, జి రాజ్యలక్ష్మి, మంటి దేవమని, జి వెంకటేశ్వర్లు, బి పద్మనీ, వైసీపీ నాయకులు భూమా శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సుభాష్ రెడ్డి, డీలర్ శివుడు, రాంప్రసాద్ రెడ్డి, బి. లక్ష్మికాంతం రెడ్డి, కె .మనోహర్ రెడ్డి, శ్రీ పతి ప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి,పి. శివ శంకర్ రెడ్డి,జి బాలసుబ్బయ్య, పాదం శీను, శాంతయ్య, జాకీర్ హుస్సేన్, బోయ చిన్న మద్దిలేటి, మండల ఎంపీడీఓ.పీవీ సుబ్బారెడ్డి, పి.ఆర్.ఏ ఈ. కొండారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్. ఏఈ. కె.సుప్రియ, వ్యవసాయాదికారిని కె.సునీత, పంచాయితీ కార్యదర్శు,లు సుమిత్ర, హుసేని, నాగార్జున, మహేష్, లక్ష్మయ్య, వెంకట నారాయణ, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు..









# ఎల్లమ్మ దేవత గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం.

**ఆలయ నిర్వాహకులకు విరాళ అంద చేస్తున్న దాతలు.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రానికి చెందిన బైసాని పెద్ద పుట్టాలు కుమారుడు రవి ప్రసాద్ ఎల్లమ్మ దేవత గుడి నిర్మాణానికి రూ 20వేల ఆర్థిక సహాయాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. శుక్రవారం రుద్రవరం పొలిమేరలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవత ఆలయ నిర్మాణానికి తన వంతు సాయంగా ఆలయ నిర్వాకులుకమతం తాటి రెడ్డి కి 20వేల రూపాయలు నగదు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుంచి ఎల్లమ్మ దేవత పూజలు అందుకుంటూ కొలిచిన వారికి కొంగు బంగారం గా మహిమలు కలిగిన అమ్మవారి గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో విరాళం అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఆర్థిక సహాయం చేయదలచిన వారు కమతం తాటి రెడ్డి మరియు వీరి కుమారుడు కమతం రామచంద్రారెడ్డి ని సంప్రదించి అమ్మవారి గుడి నిర్మాణానికి సహకరించగలరనీ కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## హర నామ స్మరణతో మార్మోగిన భీమేశ్వరాలయంభక్తులతో కిక్కిరిసిన ఆలయం





సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:పంచారామాల్లో ఒక్కటైనా ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ చాళుక్య కుమారారామ భీమేశ్వర స్వామి ఆలయం శుక్రవారం హర హర మహాదేవ శంభో శంకర అంటూ హర నామ స్మరణతో మారుమోగింది.మహాశివరాత్రి పర్వదినం కావడంతో లక్ష సంఖ్యలో భక్తులు తరలి రాగా ఆలయ పరిసరాలు శివనామ స్మరణతో ఎంతో సందడిగా మారాయి.మహా శివరాత్రి సందర్భంగా తెల్లవారు జాము ఒంటి గంటకు భీమేశ్వరునికి పిఠాపురం మహారాజా వారి గోత్ర నామాలతో శాస్త్రోక్తంగా తొలి అభిషేక పూజలను నిర్వహించారు.అప్పటికే క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు ఒక్కసారిగా భక్తి పారవశ్యంతో శివుని ధర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పుష్కరిణిలోనూ,ఆలయ ముఖద్వారమైన ఆర్చి వద్ద గల పవిత్ర గోదావరి కాలువలో,దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన జల్లు స్నానఘట్టం వద్ద భక్తులు అధిక సంఖ్యలో పవిత్ర స్నానాలాచరించారు.స్వామివారి దర్శనం కోసం ఆలయ ప్రాంగణాలు,క్యూ లైన్లు భక్తులతో కితకిటలాడాయి.క్యూ లైన్ లో వచ్చే భక్తులకు దేవాదాయ శాఖ,స్వచ్ఛంద సంస్థలు ద్వారా వాటర్ ప్యాకెట్లు,పాలు,బిస్కెట్లు భక్తులకు అందజేశారు.డీఎస్పీ లతా కుమారి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తులు,వాలంటీర్లు,ఆలయ పండితులు సేవలందించారు.

## భీమేశ్వర స్వామి వారి దర్శించుకున్న ఎమ్మెల్యే రాజప్ప,వైసీపీ ఇంచార్జ్ దొరబాబు

సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన బాల త్రిపుర సుందరి సమేత శ్రీ చాణుక్య కుమార రామ భీమేశ్వర స్వామి వారిని మహా శివరాత్రి పర్వదినం కావడంతో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో పాటు పెద్దాపురం వైసీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు భీమేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు,పెద్దాపురం ఆర్డీవో జె సీతా రామారావు,పలువురు జడ్జిలు ఇతర ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలను చేపట్టి తరించారు.ఈ సందర్భంగా అతిధులను ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ నంది మండపంలో ప్రత్యేక ఆశీర్వచన పూజలను జరిపించి ఆశీర్వదించారు.కాగా తెల్లవారు జామునుంచి రాత్రి వరకు ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య లక్ష మందికి పైగా ఉంటారని అధికారులు అంచనా వేసారు.



EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757